పచ్చి పాల యవ్వనాలా గువ్వలట... పంచుకుంటే రాతి రంతా జాతరంట...

బుగ్గే బంగారమా సిగ్గే సింగారమా అగ్గే రాజేసిలేమ్మా...

ఒళ్ళే వయ్యారమా నవ్వే మందారమా నన్నే కాజేసెనమ్మ...

పట్టు చీరల్లో చందమామ.. ఏడు వన్నెల్లో వెన్నెలమ్మ..

కన్నె రూపాల కోనసీమ.. కోటి తారల్లో ముద్దు గుమ్మ..

బుగ్గే బంగారమా సిగ్గే సింగారమా అగ్గే రాజేసిలేమ్మా...

ఒళ్ళె వయ్యారమా నవ్వే మందారమా నన్నే కాజెసేనమ్మ...

ఎదురే నిలిచే అధర మధుర దరహాసం... ఎదురై పిలిచే చిలిపి పడుచు మధు మాసం...

వెలిగే అందం చెలికే సొంతం వసంతం... వరమై దొరికే అసలు సిసలు అపురూపం...

కలిసే వరకు కలలో జరిగే విహారం...

పుశ్య మాసాన మంచు నీవో... భోగి మంటల్లో వేడి నీవో...

పూల గందాల గాలి నీవో... పాల నురగల్లో తీపి నీవో...

బుగ్గే బంగారమా సిగ్గే సింగారమా అగ్గే రాజేసిలేమ్మా...

నాగమల్లి పూలతోన నంజుకున్న ముద్దులార... సందె గాలి కొట్టగానే ఆరు బయట ఎన్నెలంతా...

సద్దుకున్న కన్నె జంట సద్దులాయెరో..యో... నారు మల్లె తోటకాడ నాయుడోరి ఎంకిపాట...

నాగమల్లి పూలతోన నంజుకున్న ముద్దులార... సందె గాలి కొట్టగానే ఆరు బయట ఎన్నెలంతా...

సద్దుకున్న కన్నె జంట సద్దులాయెరో..

ఎదలో జరిగే విరహ సెగల వనవాసం... బదులే అడిగే మొదటి వలపు అభిషేకం...

వధువై బిడియం ఒదిగే సమయం ఎపుడో... జతగా పిలిచే అగరు పొగల సహవాసం...

జడతో జగడమ్ జరిగే సరసం ఎపుడో...

అన్ని పువుల్లో ఆమె నవ్వే... అన్ని రంగుల్లో ఆమె రూపే...



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org

---

అన్ని వేళల్లో ఆమె ధ్యాసే... నన్ను మొత్తంగా మాయ చేసే...

బుగ్గే బంగారమా సిగ్గే సింగారమా అగ్గే రాజేసేలేమ్మా...
ఒళ్ళే వయ్యారమా నవ్వే మందారమా నన్నే కాజేసేనమ్మ...
పట్టు చీరల్లో చందమామ... ఏడు వన్నెల్లో వెన్నెలమ్మ...
కన్నె రూపాల కోనసీమ... కోటి తారల్లో ముద్దు గుమ్మ...

www.telugulyrics.org